

# SriVidya Learning Centre

SOUNDARYALAHARI



## శ్రీ గురు కరుణామయ గారు

గత 40 సంవత్సరాలుగా శ్రీవిద్యను అభ్యసిస్తున్నారు మరియు బోధిస్తున్నారు.
ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు, అతను అవిశ్రాంతంగా ప్రయాణిస్తూ,
శ్రీవిద్య యొక్క పవిత్ర వేద శాస్త్రాన్ని వెలుగులోకి తీసుకురావడమే కాకుండా
కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ శ్రీవిద్యలోకి చేర్చుకున్నారు.


www.srimeru.org
srimeru999@gmail.com

More Informations call us
+91 8088 25 66 32

# 27&28, Chairman Rajamanikyam Street, Kanchipuram, Tamil Nadu - 631502, India.



# ప్రాణ ప్రతిష్ఠ పూజ

# ప్రాణ ప్రతిష్ట పూజ

**శ్రీమాత్రేనమః**

**శ్రీ గురుభ్యోనమః**

## షోడశోపచారపూజ

## ప్రాణ ప్రతిష్ట (మొదట 5 రోజులు చెయ్యవలసిన షోడశోపచార పూజ)

### 1. గురుధ్యానము

గురు మంత్ర దీక్ష ఉన్నచో గురుమంత్రాన్ని రెండు సార్లు లేదా క్రింది శ్లోకాన్ని రెండు సార్లు, గురు ముద్రతో గానీ, నమస్కార ముద్రతో గానీ పఠించాలి.

గురుర్బ్రహ్మ, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః,
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ, తస్మైఓం శ్రీ గురవే నమః.

### 2. గణపతి ధ్యానము

నమస్కార ముద్రతో గణపతి మంత్ర దీక్ష ఉంటే గణపతి మంత్రాన్ని నాలుగు సార్లు, లేదా క్రింది శ్లోకాన్ని ఒకసారి పఠించాలి.

శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం,
ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోపశాంతయే.

### 3. ఆచమనము

ఒక ఉద్ధరిణతో (స్టీలుది కాకుండా) కుడి చేతిలో నీరు పోసుకుని, క్రింది మంత్రములను ఒక్కొక్కసారి చదువుతూ, ప్రతి సారీ, పై పెదవికి నీరు తగలకుండా, లోనికి స్వీకరించాలి.

ఐం ఆత్మ తత్వాయ స్వాహా
క్లీం విద్యా తత్వాయ స్వాహా
సౌః శివ తత్వాయ స్వాహా

ఇప్పుడు ఈ క్రింది మంత్రాన్ని పఠిస్తూ నీటిని కుడి చేతిలో పోసుకుని, మధ్య వేలు, ఉంగరం వేలు మధ్య నుండి పళ్లెము లోనికి జార విడువ వలెను.(ఇలా చేసేటప్పుడు చేయి విదల్చడము వంటివి చేయకూడదు)

ఐం క్లీం సౌః సర్వ తత్వేభ్యః స్వాహా

### 4. ప్రాణాయామము

కుడి చేతి ఉంగరం వేలితో ఎడమ నాసికను మూసి, కుడి నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి ( ఓం భూర్భువస్వః తత్స వితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహీ, ధియోయోనః ప్రచోదయాత్) మననము చేసుకోవాలి.
కుడి బొటన వేలితో కుడి నాసికను మూసి, ఊపిరిని బంధించి, గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మననము చేసుకోవాలి.
ఎడమ నాసికను తెరిచి, దాని ద్వారా ఊపిరిని బయటకు వదులుతూ,గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననం చేసుకోవాలి.
చివరగా, గాలిని పూర్తిగా బయటకు పంపిన తరువాత, ఊపిరిని బంధించి(ఉచ్చ్వాస, నిశ్వాసములు లేకుండా) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననము చేసుకోవాలి.

ఇదే విధముగా మరలా ఎడమ నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ పై ప్రక్రియను పునరుద్ధరించాలి. ఇది ఒక ప్రాణాయామము. ఇలా మూడు సార్లు చేసినచో, కొన్నాళ్లకు చైతన్యవంతమైన దివ్య శరీరము లభిస్తుందని శాస్త్రములు చెబుతున్నాయి.

**5. సంకల్పము**

మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా, శ్రీ లలితాపరమేశ్వరి దేవతాముద్దిశ్య, శ్రీ లలితాపరమేశ్వరి దేవతా అనుగ్రహ సిద్ధ్యర్థ్యం, యథా శక్తి, శ్రీ లలితాపరమేశ్వరి దేవతా ప్రాణ ప్రతిష్ఠ సందర్భేన పంచ అధివాస పూజాఇష్య కరిష్యే

పై మంత్రం చెప్పిన పిదప అక్షతలను నీటితో పాటు ఒక పళ్లెంలో విడిచి పెట్టాలి.

(గమనిక: మీరు ఏ దేవత ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్నట్లైతే ఆ దేవత పేరు చెప్పి సంకల్పము చెప్పా వలెను)

**షోడశోపచారములు**

**1. ధ్యానము**

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

“ ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః”

అని చెబుతూ అమ్మవారి చిత్రము పైన అక్షతలు ఉంచవలెను.

**2. ఆవాహనము**

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

“ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః ఆవాహయామి”

అని చెబుతూ, అమ్మవారి చిత్రము పైన అక్షతలు ఉంచవలెను.

**3. ఆసనము**

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

“ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి”

అని చెబుతూ అమ్మవారి చిత్రము మీద అక్షతలు ఉంచవలెను.

**4. పాద్యము**

అమ్మవారి పాదములు కడుగుతున్నట్లు భావన చేస్తూ,

“ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః పాద్యం సమర్పయామి”

అని చెబుతూ, అమ్మవారి చిత్రము పైన, పుష్పముతో నీరు చల్లవలెను.

**5. అర్ఘ్యము**

అమ్మవారి హస్తములు కడుగుతున్నట్లు భావన చేస్తూ,

“ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః అర్ఘ్యం సమర్పయామి”

అని చెబుతూ, అమ్మవారి చిత్రము పైన పుష్పముతో నీరు చల్లవలెను.

**6. ఆచమనము**

అమ్మవారికి జలము తాగిస్తున్నట్లు భావన చేస్తూ,

“ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః ఆచమనం సమర్పయామి”

అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని యంత్రము నకు/విగ్రహమునకు చూపించి, ఆ జలమును మీరు స్వీకరించవలెను.

### 7. స్నానము

అమ్మవారికి స్నానము చేయిస్తున్నట్లు భావన చేస్తూ,

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః స్నపయామి"

అని చెబుతూ, అమ్మవారి యంత్రము/ విగ్రహము పైన, పుష్పముతో, నీరు లేదా పంచామృతమును చల్లుతూ, "ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః" అను మంత్రమును ౧౦౮ సార్లు జపించవలెను.

(పంచామృతము – ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, మరియు చక్కెరల మిశ్రమము)

### 8. వస్త్రము

అమ్మవారికి వస్త్రము సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, కుడి చేతిలోకి పుష్పము లేదా అక్షతలు తీసుకుని

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః వస్త్రం సమర్పయామి / వస్త్రార్థం పుష్పం / అక్షతాన్ సమర్పయామి"

అని చెబుతూ, ఆ పుష్పమును అమ్మవారి యంత్రము/ విగ్రహము పైన ఉంచవలెను.

### 9. ఆభరణము

అమ్మవారికి ఆభరణములు సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, కుడిచేతిలోనికి పుష్పము లేదా అక్షతలు తీసుకుని,

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః ఆభరణార్థే పుష్పం / అక్షతాన్ సమర్పయామి"

అని చెబుతూ ఆ పుష్పము లేదా అక్షతలను అమ్మవారి యంత్రము/ విగ్రహము పైన ఉంచవలెను.

### 10. గంధము

అమ్మవారి మెడకు గంధము పూస్తున్నట్లు భావన చేస్తూ, పుష్పముతో గంధము తీసుకుని,

"ఐం హ్రీం శ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః గంధం సమర్పయామి"

అని చెబుతూ, అమ్మవారి యంత్రము/ విగ్రహము పైన గంధము సమర్పించవలెను.

### 11. కుంకుమ

అమ్మవారికి కుంకుమ సమర్పించినట్లు భావన చేస్తూ,

"ఐం హ్రీం శ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః కుంకుమాన్ సమర్పయామి"

అని చెబుతూ, అమ్మవారి యంత్రము/ విగ్రహము పైన కుంకుమ సమర్పించవలెను.

(యథా శక్తి లలిత సహస్ర నామం, త్రిశతి, లేదా ఖడ్గమాలా చదివితే మంచిది)

### ధూపము

అగరువత్తి వెలిగించి, జ్వాల ఆపివేసి,

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః ధూపమాఘ్రాపయామి"

అని చెబుతూ, అమ్మవారికి ధూపం చూపించవలెను.

### 12. దీపము

దీపమును చేతిలోనికి తీసుకుని, హృదయ స్థానము కంటే పైకి ఉండేటట్లుగా పట్టుకుని,

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః దీపం సమర్పయామి"

అని చెబుతూ, అమ్మవారికి దీపం చూపించవలెను.

### 13. నైవేద్యము

srimeru999@gmail.com    +91 8088256632    www.srimeru.org
# 27&28, Chairman Rajamanikyam Street, Karthinagar, Near New railway station, Kanchipuram 2, Tamil Nadu - 631502, India.

ఒక పళ్లెములో పళ్లు / పక్వాన్నములు (అప్పుడే వండిన పదార్థములు) నైవేద్యముగా ఉంచి, ఆ పళ్లెము చుట్టూ ప్రదక్షిణంగా (ఎడమ వైపు నుండి కుడివైపుకు) నీరు చల్లుతూ, క్రింద ఇవ్వబడిన మంత్రమును చెప్పవలెను.

ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం ఆపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం

తరువాత, అమృతమస్తు అని చెబుతూ, నైవేద్యంపైన ఒక చుక్క నీటిని చల్లవలెను.

తరువాత నైవేద్యం చుట్టూ నీటిని చల్లుతూ క్రింది మంత్రమును చెప్పవలెను

అమృతో పస్తరణమసి, సత్యంత వర్తేన పరిషించామి (పగటి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)

అమృతో పస్తరణమసి, ఋతంతాత్వర్తేన పరిషించామి (రాత్రి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః నైవేద్యం సమర్పయామి"

అని చెప్పి, తరువాత క్రింది మంత్రములను చదువుతూ, ఆరు సార్లు అమ్మవారికి నైవేద్యమును సమర్పించవలెను.

ఓం ప్రాణాయ స్వాహా
ఓం అపానాయ స్వాహా
ఓం వ్యానాయ స్వాహా
ఓం ఉదానాయ స్వాహా
ఓం సమానాయ స్వాహా
ఓం బ్రహ్మణే స్వాహా

ఇలా నైవేద్యం సమర్పించిన తరువాత, అమ్మవారికి నీరు త్రాగటానికి ఇస్తున్నట్లు భావన చేస్తూ, ఒక ఉద్ధరిణతో నీటిని తీసుకుని, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి అని చెబుతూ, ఉద్ధరిణ లోని నీటిని అమ్మవారికి చూపించి , ఆ జలమును మీరు స్వీకరించవలెను.

- తరువాత, పళ్లెం చుట్టూ అప్రదక్షిణంగా (కుడి వైపు నుండి ఎడమ వైపుకు) నీటిని చల్లుతూ, అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి అని చెప్పవలెను.
- అమ్మవారి చేతులు కడుగుతున్నట్లు భావిస్తూ, హస్తౌ ప్రక్షాళయామి అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.
- అమ్మవారి కాళ్లు కడుగుతున్నట్లు భావిస్తూ, పాదౌ ప్రక్షాళయామి అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.
- అమ్మవారికి త్రాగటానికి నీరు ఇస్తున్నట్లుగా భావిస్తూ, ఆచమనీయం సమర్పయామి అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.

## 14. మంత్ర పుష్పము

పుష్పములు లేదా అక్షతలు చేతిలోనికి తీసుకుని,

"కాత్యాయనాయ విద్మహే కన్యాకుమారి ధీమహి తన్నో దుర్గి ప్రచోదయాత్"

"కులకుమారి విద్మహే మంత్రకోటి సుధీమహీ తన్న కౌళీ: ప్రచోదయాత్"

"త్రిపుర సుందరి విద్మహే పీఠకామిని ధీమహి తన్న క్లిన్నే ప్రచోదయాత్"

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః మంత్రపుష్పం సమర్పయామి"

అని చెప్పి తరువాత ఆ పుష్పములు లేదా అక్షతలను స్వామివారి చిత్రముపైన ఉంచవలెను.

### 15. నీరాజనము

హారతి కర్పూరం వెలిగించి అమ్మవారికి చూపిస్తూ క్రింది మంత్రములను చెప్పవలెను.

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః నీరాజనం సమర్పయామి"

- ఇక్కడ హారతి పాట పాడవచ్చును.
- తరువాత పళ్లెములో ఒక చుక్క నీటిని విడువ వలెను.
- హారతి యొక్క ఉష్ణాన్ని (వేడిని) రెండు చేతులతోటి కళ్లకు అద్దుకుంటూ, "రక్షాం ధారయామి" అని చెప్పవలెను.
- చివరిగా, కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని, ఆ అక్షతల పైనుండి సన్నని ధార వలె నీటిని పోయాలి. నీరు మరియు అక్షతలు – మధ్య వేలు మరియు ఉంగరం వేళ్ల మధ్య మార్గం ద్వారా ఒక పళ్లెం లోకి ప్రవహించాలి. ఇలా చేస్తూ క్రింది మంత్రం చెప్పాలి.

"మంత్ర హీనం, క్రియా హీనం, భక్తి హీనం, శ్రద్ధా హీనం, ద్రవ్య హీనం పరమేశ్వరా, యత్ పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే. మయా కృత షోడశోపచార పూజా ఫలం సర్వం శ్రీ మాత అర్పణమస్తు."

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే, పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా అవశిష్యతే

ఓం శాంతిః శాంతిః శాంతిః

- - - - - - - - -

**Note:** ఈ విధముగా 5 రోజులు షోడశోపచారపూజ చేయవలెను.

- **మొదటి రోజు - నీటిలో**
- **రెండవ రోజు - పాలలో**
- **మూడవ రోజు - ధాన్యములో**
- **నాల్గవ రోజు - పుష్పములలో**
- **ఐదవ రోజు - నెయ్యి పైన ...గురువుగారు వీడియో లో చెప్పినట్లు చేయవలెను**

ఆరవ రోజు షోడశోపచార పూజ చేసినప్పుడు, అమ్మ వారికి అభిషేకము పూర్తి అయిన తరువాత దర్భతో స్థానాలను తాకుతూ (గురువుగారు వీడియో లో చూపిన విధముగా) కళావాహనం చేయవలెను.

https://www.youtube.com/live/hCsTCtU0ZG4?si=N0NL_HQ7gq6bC0HG

## ఆరవ రోజు షో దశోపచారపూజ — కళావాహనం

### 1. గురుధ్యానము

గురు మంత్ర దీక్ష ఉన్నచో గురుమంత్రాన్ని రెండు సార్లు లేదా క్రింది శ్లోకాన్ని రెండు సార్లు, గురు ముద్రతో గానీ, నమస్కార ముద్రతో గానీ పఠించాలి.

గురుర్బ్రహ్మ, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః,
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ, తస్మైఓం శ్రీ గురవే నమః.

### 2. గణపతి ధ్యానము

నమస్కార ముద్రతో గణపతి మంత్ర దీక్ష ఉంటే గణపతి మంత్రాన్ని నాలుగు సార్లు, లేదా క్రింది శ్లోకాన్ని ఒకసారి పఠించాలి.

శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం,
ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోపశాంతయే.

### 3. ఆచమనము

ఒక ఉద్ధరిణతో (స్టీలుది కాకుండా) కుడి చేతిలో నీరు పోసుకుని, క్రింది మంత్రములను ఒక్కొక్కసారి చదువుతూ, ప్రతి సారీ, పై పెదవికి నీరు తగలకుండా, లోనికి స్వీకరించాలి.

ఐం ఆత్మ తత్వాయ స్వాహా
క్లీం విద్యా తత్వాయ స్వాహా
సౌః శివ తత్వాయ స్వాహా

ఇప్పుడు ఈ క్రింది మంత్రాన్ని పఠిస్తూ నీటిని కుడి చేతిలో పోసుకుని, మధ్య వేలు, ఉంగరం వేలు మధ్య నుండి పళ్లెము లోనికి జార విడువ వలెను.(ఇలా చేసేటప్పుడు చేయి విదల్చడము వంటివి చేయకూడదు)

ఐం క్లీం సౌః సర్వ తత్వేభ్యః స్వాహా

### 4. ప్రాణాయామము

కుడి చేతి ఉంగరం వేలితో ఎడమ నాసికను మూసి, కుడి నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి ( ఓం భూర్భువస్వః తత్స వితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్) మననము చేసుకోవాలి.

కుడి బొటన వేలితో కుడి నాసికను మూసి, ఊపిరిని బంధించి, గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మననము చేసుకోవాలి.

ఎడమ నాసికను తెరిచి, దాని ద్వారా ఊపిరిని బయటకు వదులుతూ,గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననం చేసుకోవాలి.

చివరగా, గాలిని పూర్తిగా బయటకు పంపిన తరువాత, ఊపిరిని బంధించి(ఉచ్ఛ్వాస, నిశ్వాసములు లేకుండా) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననము చేసుకోవాలి.

ఇదే విధముగా మరలా ఎడమ నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ పై ప్రక్రియను పునరుద్ధరించాలి. ఇది ఒక ప్రాణాయామము. ఇలా మూడు సార్లు చేసినచో, కొన్నాళ్లకు చైతన్యవంతమైన దివ్య శరీరము లభిస్తుందని శాస్త్రములు చెబుతున్నాయి.

### 5. సంకల్పము

కుడి చేతిలో పసుపు కలిపిన అక్షతలు తీసుకుని, గుప్పిట మూసి, ఎడమ అరచేయి మీద, కుడి గుప్పిటను ఉంచి, రెండింటినీ కలిపి కుడి తొడ మీద ఉంచుకొని, ఈ క్రింది సంకల్ప పాఠాన్ని చెప్పాలి.

మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా, శ్రీ లలితాపరమేశ్వరి దేవతాముద్దిశ్య, శ్రీ లలితాపరమేశ్వరి దేవతా అనుగ్రహ

సిద్ధ్యర్థ్యం, యథా శక్తి, శ్రీ లలితాపరమేశ్వరి దేవతా ప్రాణ ప్రతిష్ట పూజాఇ్ కరిష్యే

పై మంత్రం చెప్పిన పిదప అక్షతలను నీటితో పాటు ఒక పళ్లెంలో విడిచి పెట్టాలి.

(గమనిక: మీరు ఏ దేవత ప్రాణ ప్రతిష్ట చేస్తున్నట్లైతే ఆ దేవత పేరు చెప్పి సంకల్పము చెప్పా వలెను)

## షోడశోపచారములు

### 1. ధ్యానము

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః"

అని చెబుతూ అమ్మవారి చిత్రము పైన అక్షతలు ఉంచవలెను.

### 2. ఆవాహనము

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః ఆవాహయామి"

అని చెబుతూ, అమ్మవారి చిత్రము పైన అక్షతలు ఉంచవలెను.

### 3. ఆసనము

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి"

అని చెబుతూ అమ్మవారి చిత్రము మీద అక్షతలు ఉంచవలెను.

### 4. పాద్యము

అమ్మవారి పాదములు కడుగుతున్నట్లు భావన చేస్తూ,

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః పాద్యం సమర్పయామి"

అని చెబుతూ, అమ్మవారి చిత్రము పైన, పుష్పముతో నీరు చల్లవలెను.

### 5. అర్ఘ్యము

అమ్మవారి హస్తములు కడుగుతున్నట్లు భావన చేస్తూ,

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః అర్ఘ్యం సమర్పయామి"

అని చెబుతూ, అమ్మవారి చిత్రము పైన పుష్పముతో నీరు చల్లవలెను.

### 6. ఆచమనము

అమ్మవారికి జలము తాగిస్తున్నట్లు భావన చేస్తూ,

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః ఆచమనం సమర్పయామి"

అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని యంత్రము నకు/ విగ్రహమునకు చూపించి, ఆ జలమును మీరు స్వీకరించవలెను.

### 7. స్నానము

అమ్మవారికి స్నానము చేయిస్తున్నట్లు భావన చేస్తూ,

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః స్నపయామి"

అని చెబుతూ, అమ్మవారి యంత్రము/విగ్రహము పైన, పుష్పముతో, నీరు లేదా పంచామృతమును చల్లుతూ,
"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః " అను మంత్రమును 15 సార్లు జపించవలెను.
(పంచామృతము – ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, మరియు చక్కెరల మిశ్రమము)
(అమ్మ వారికి అభిషేకము పూర్తి అయిన తరువాత దర్భతో స్థానాలను తాకుతూ, గురువుగారు వీడియో లో చూపిన విధముగా కళావాహనం చేయవలెను.)

# కళావాహనం

## అగ్ని కళా వాహన

### మూలాధారము

| | | |
|---|---|---|
| 1. ఐం హ్రీం శ్రీం | యం | ధూమ్రార్చిషే నమః |
| 2. ఐం హ్రీం శ్రీం | రం | ఊష్మాయై నమః |
| 3. ఐం హ్రీం శ్రీం | లం | జ్వలిన్యై నమః |
| 4. ఐం హ్రీం శ్రీం | వం | జ్వాలిన్యై నమః |
| 5. ఐం హ్రీం శ్రీం | శం | విస్ఫులింగిన్యై నమః |
| 6. ఐం హ్రీం శ్రీం | షం | సుశ్రియై నమః |
| 7. ఐం హ్రీం శ్రీం | సం | సురూపాయై నమః |
| 8. ఐం హ్రీం శ్రీం | హం | కపిలాయై నమః |
| 9. ఐం హ్రీం శ్రీం | ళం | హవ్య వాహాయై నమః |
| 10. ఐం హ్రీం శ్రీం | క్షం | కవ్య వాహాయై నమః |

## సూర్య కళా ఆవాహన

### అనాహతము

| | | |
|---|---|---|
| 1. ఐం హ్రీం శ్రీం | కం భం | తపిన్యై నమః |
| 2. ఐం హ్రీం శ్రీం | ఖం బం | తాపిన్యై నమః |
| 3. ఐం హ్రీం శ్రీం | గం ఫం | ధూమ్రాయై నమః |
| 4. ఐం హ్రీం శ్రీం | ఘం పం | మరీచ్యై నమః |
| 5. ఐం హ్రీం శ్రీం | ఙం నం | జ్వాలిన్యై నమః |
| 6. ఐం హ్రీం శ్రీం | చం ధం | రుచ్యై నమః |
| 7. ఐం హ్రీం శ్రీం | ఛం దం | సుషుమ్నాయై నమః |
| 8. ఐం హ్రీం శ్రీం | జం థం | భోగదాయై నమః |
| 9. ఐం హ్రీం శ్రీం | ఝం తం | విశ్వాయై నమః |
| 10. ఐం హ్రీం శ్రీం | ఞం ణం | బోధిన్యై నమః |
| 11. ఐం హ్రీం శ్రీం | టం ఢం | ధారిణ్యై నమః |

12. ఐం హ్రీం శ్రీం ఠం డం క్షమాయై నమః

## చంద్ర కళా ఆవాహన

### విశుద్ధి చక్రము

1. ఐం హ్రీం శ్రీం అం అమృతాయై నమః
2. ఐం హ్రీం శ్రీం ఆం మానదాయై నమః
3. ఐం హ్రీం శ్రీం ఇం పూషాయై నమః
4. ఐం హ్రీం శ్రీం ఈం తుష్ట్యై నమః
5. ఐం హ్రీం శ్రీం ఉం పుష్ట్యై నమః
6. ఐం హ్రీం శ్రీం ఊం రత్యై నమః
7. ఐం హ్రీం శ్రీం ఋం ధృత్యై నమః
8. ఐం హ్రీం శ్రీం ౠం శశిన్యై నమః
9. ఐం హ్రీం శ్రీం ఌం చంద్రికాయై నమః
10. ఐం హ్రీం శ్రీం ౡం కాంత్యై నమః
11. ఐం హ్రీం శ్రీం ఏం జ్యోత్స్నాయై నమః
12. ఐం హ్రీం శ్రీం ఐం శ్రియై నమః
13. ఐం హ్రీం శ్రీం ఓం ప్రీత్యై నమః
14. ఐం హ్రీం శ్రీం ఔం అంగదాయై నమః
15. ఐం హ్రీం శ్రీం అః పూర్ణాయై నమః
16. ఐం హ్రీం శ్రీం అఃం పూర్ణామృతాయై నమః

### సప్త మండల ఆవాహన

1. ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః సమస్త భూమండలాన్ ఆవాహయామి ( మూలాధార – భూమి)
2. ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః సమస్త ఆపో మండలాన్ ఆవాహయామి (స్వాధిష్ఠానం – నీరు)
3. ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః సమస్త తేజో మండలాన్ ఆవాహయామి (మణిపూర – అగ్ని)
4. ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః సమస్త వాయు మండలాన్ ఆవాహయామి (అనాహత – వాయు)
5. ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః సమస్త ఆకాశ మండలాన్ ఆవాహయామి ( విశుద్ధి – ఆకాశ)
6. ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః సమస్త భూత, భవిష్యత్, వర్తమాన కాల మండలాన్ ఆవాహయామి ( ఆజ్ఞా – మనస్సు)
7. ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః శ్రీ సుధా మండలాన్ ఆవాహయామి (సహస్రార – విశ్వము )

### మూలాధారము ( బ్రహ్మ కళ )

1. ఐం హ్రీం శ్రీం సృష్ట్యై నమః
2. ఐం హ్రీం శ్రీం ఋద్ధ్యై నమః
3. ఐం హ్రీం శ్రీం స్మృత్యై నమః

4. ఐం హ్రీం శ్రీం మేధాయై నమః
5. ఐం హ్రీం శ్రీం కాంత్యై నమః
6. ఐం హ్రీం శ్రీం లక్ష్మ్యై నమః
7. ఐం హ్రీం శ్రీం ధృత్యై నమః
8. ఐం హ్రీం శ్రీం స్థిరాయై నమః
9. ఐం హ్రీం శ్రీం స్థిత్యై నమః
10. ఐం హ్రీం శ్రీం సిద్ధ్యై నమః

**స్వాధిష్ఠానము (విష్ణు కళలు)**

11. ఐం హ్రీం శ్రీం జరాయై నమః
12. ఐం హ్రీం శ్రీం పాలిన్యై నమః
13. ఐం హ్రీం శ్రీం శాంత్యై నమః
14. ఐం హ్రీం శ్రీం ఈశ్వర్యై నమః
15. ఐం హ్రీం శ్రీం రత్యై నమః
16. ఐం హ్రీం శ్రీం కామికాయై నమః
17. ఐం హ్రీం శ్రీం వరదాయై నమః
18. ఐం హ్రీం శ్రీం హ్లాదిన్యై నమః
19. ఐం హ్రీం శ్రీం ప్రీత్యై నమః
20. ఐం హ్రీం శ్రీం దీర్ఘాయై నమః

**మణి పూరము ( రుద్ర కళ )**

21. ఐం హ్రీం శ్రీం తీక్ష్ణాయై నమః
22. ఐం హ్రీం శ్రీం రౌద్రాయై నమః
23. ఐం హ్రీం శ్రీం భయాయై నమః
24. ఐం హ్రీం శ్రీం నిద్రాయై నమః
25. ఐం హ్రీం శ్రీం తంద్రియైనమః
26. ఐం హ్రీం శ్రీం క్షుదాయై నమః
27. ఐం హ్రీం శ్రీం క్రోధిన్యై నమః
28. ఐం హ్రీం శ్రీం క్రియాయై నమః
29. ఐం హ్రీం శ్రీం ఉద్గార్యై నమః
30. ఐం హ్రీం శ్రీం మృత్యవేనమః

**అనాహతము ( ఈశ్వర కళ )**

31. ఐం హ్రీం శ్రీం పీతాయై నమః
32. ఐం హ్రీం శ్రీం శ్వేతాయై నమః
33. ఐం హ్రీం శ్రీం అరుణాయై నమః
34. ఐం హ్రీం శ్రీం అసితాయై నమః

**విశుద్ధి (సదాశివ కళ)**

1. ఐం హ్రీం శ్రీం నివృత్యై నమః
2. ఐం హ్రీం శ్రీం ప్రతిష్ఠాయై నమః
3. ఐం హ్రీం శ్రీం విద్యాయై నమః
4. ఐం హ్రీం శ్రీం శాంత్యై నమః
5. ఐం హ్రీం శ్రీం ఇంధికాయై నమః
6 ఐం హ్రీం శ్రీం దీపికాయై నమః
7. ఐం హ్రీం శ్రీం రేచికాయై నమః
8. ఐం హ్రీం శ్రీం మోచికాయై నమః
9. ఐం హ్రీం శ్రీం పరాయై నమః
10. ఐం హ్రీం శ్రీం సూక్ష్మాయై నమః
11. ఐం హ్రీం శ్రీం సూక్ష్మామృతాయై నమః
12. ఐం హ్రీం శ్రీం జ్ఞానాయై నమః
13. ఐం హ్రీం శ్రీం జ్ఞానామృతాయై నమః
14. ఐం హ్రీం శ్రీం ఆప్యాయిన్యై నమః
15. ఐం హ్రీం శ్రీం వ్యాపిన్యై నమః
16. ఐం హ్రీం శ్రీం వ్యోమ రూపాయై నమః

**పంచ బ్రహ్మల ఆవాహనం**

బ్రహ్మ మంత్రము ( మూలాధార మధ్యలో )

ఐం హ్రీం శ్రీం హగ్ంం సశ్శు చిషద్ వసుః అంతరిక్ష సద్ధోతా వేదిషత్ అతిథిర్ దురోణ సత్ నృశద్వర సదృత సద్వ్యో మసదబ్జా గోజా ఋతజాఋతం బృహత్ నమః

విష్ణు మంత్రము ( స్వాదిష్ఠాన మధ్యలో )

ప్రతద్ విష్ణు స్తవతే వీర్యాయ మృగో న భీమః కుచరోగిరిష్ఠాః యస్యోరుషు త్రిషు విక్రమణేషు అధిక్షియంతి భువనాని విశ్వా నమః

రుద్ర మంత్రము ( మణిపూర మధ్యలో )

త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం ఉర్వారుకమివ బంధనాన్ మృత్యోర్ ముక్షీయ మామృతాత్ నమః

ఈశ్వర మంత్రము ( అనాహత మధ్యలో)

తద్ విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః దివీవ చక్షురాతతం తద్విప్రాసో విపన్యవో జాగృవాగ్ం సః సమింధతే విష్ణోర్ యత్ పరమం పదం నమః

సదాశివ మంత్రము ( విశుద్ధి మధ్యలో )

విష్ణుర్ యోనిం కల్పయతు త్వష్టా రూపాణి పిగ్ం శతు ఆసించతు ప్రజాపతిర్ ధాతా గర్భం దదాతుతే గర్భం దేహి సినీ వాలి గర్భం దేహి సరస్వతి గర్భంతే అశ్వినౌ దేవా వాధత్తాం పుష్కరస్రజాః నమః

**దేవీ కళ ( ఆజ్ఞ మధ్యలో )**

ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః

1.శివ కళ (శివ పాదము నుండి)

ఐం హ్రీం శ్రీం ,అఖండైక రసానంద కరే పరసుధాత్మని స్వచ్ఛంద స్ఫురణామత్ర నిధేహి అకుల నాయికే నమః

2. శక్తి కళ (శక్తి పాదము నుండి)

ఐం హ్రీం శ్రీం , అకులస్థామృతాకారే శుద్ధ జ్ఞాన కరే పరే అమృతత్వం నిధేహి అస్మిన్ వస్తుని క్లిన్న రూపిణి నమః

3. శివ శక్తి సామరస్య కళలు (పాదముల మధ్యలో నుండి)

ఐం హ్రీం శ్రీం, తద్రూపిణి ఏకరస్య త్వం కృత్వా హేతత్ స్వరూపిణీ భూత్వా పరామృతాకారమయి చిత్ స్ఫురణం కురు నమః .

**అమృత కళావాహనము**

1.కరుణ రసామృత కళ (అమ్మ కన్నుల నుండి)

ఐం బ్లూం ఝ్రౌం జూం సః అమృతే అమృతోద్భవే అమృతేశ్వరీ

అమృత వర్షిణీ అమృతం శ్రావయ శ్రావయ స్వాహా నమః

2. సంగీత సుధారసామృత కళ (అమ్మ పెదవుల నుండి)

ఐం హ్రీం శ్రీం ఐం వద వద వాగ్వాదినీ ఐం

3. మాతృక్షీర ధార కళ (అమ్మ వక్ష స్థలము నుండి)

ఐం హ్రీం శ్రీం క్లీం క్లిన్నే క్లేదిని క్లేదయ క్లేదయ

4. జన్మ రాహిత్య కళ (అమ్మ యోని స్థానము నుండి)

ఐం హ్రీం శ్రీం మహా క్షోభం కురు కురు క్లీం

5. గురు పాదుకా కళ (అమ్మ పాదముల నుండి)

ఐం హ్రీం శ్రీం సౌః మోక్షం కురు కురు సౌః కుడి పాదము

ఐం హ్రీం శ్రీం హసౌం సహౌం నమః ఎడమ పాదము

**ప్రాణ ప్రతిష్ఠ**

చేతులో పువ్వులు, అక్షతలు తీసుకుని, హృదయ స్థానమునందు ఉంచుకుని, క్రింది మంత్రం పఠించిన తరువాత శ్రీ చక్రం బిందు స్థానంలో వేయాలి.

హృచ్చక్రస్థాం అంతః సుషుమ్నా పద్మాటవీ భేదన కుశలాం

మోహాంధకార పరిపంథిని సంవిదగ్నిం శివ దీప జ్యోతి రూపిణీం
ఆది పరా సంవిదం చిద్రూపిణీం శ్రీ లలితాయై నమః ధ్యాయామి
ఐం హ్రీం శ్రీం కఏఈలహ్రీం హసకహలహ్రీం సకలహ్రీం
ఐం హ్రీం శ్రీం లలితాయై అమృత చైతన్య మూర్తిం కల్పయామి నమః
ఐం హ్రీం శ్రీం హస్రైం హస్క్రీం హస్రసౌః నమః
ఐం హ్రీం శ్రీం మహా పద్మా వనాంతస్థే కారణానంద విగ్రహే సర్వ భూత హితే మాతర్ ఏహ్యేహి పరమేశ్వరీ శ్రీ లలితా పరా చైతన్యం ఆవాహయామి.

**దేవీ ఆవాహనము**

బిందు చక్రే, శ్రీమత్ కామేశ్వరాంకే,
శ్రీ లలితా పర చైతన్యం ఆవాహయామి.
శ్రీ దేవీ, పూజార్థం, శ్రీ చక్ర గత
సర్వావరణ దేవతాన్ ఆవాహయామి.
చతురాయతన దేవతాన్ ఆవాహయామి.
ఇంద్రాది లోక పాలకాన్ ఆవాహయామి.
దివ్య సిద్ధ మానవౌఘ గురూన్ ఆవాహయామి.
సమస్త దేశ కాల ప్రాణి గత చైతన్యాన్ ఆవాహయామి.
యక్షిణీ కిన్నెర, సిద్ధ సాధ్య గంధర్వ అప్సరాది సత్వ గుణ ప్రదానాన్ ఆవాహయామి.
మహా చతుష్షష్టి కోటి యోగినీ యోగి గణ సేవితాన్ ఆవాహయామి.
శృంగార కామ లీల సంగీత నాట్య వీర గోష్టి ప్రదర్శకాన్ ఆవాహయామి.

**ప్రాణ ప్రతిష్ఠ**

ఓం ఐం హ్రీం శ్రీం, ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం ఓం హంసః సోహం సోహం హంసః
శివః, శ్రీ చక్రస్య, మమ గురుదేవస్య శ్రీ లలితాయాః
మమ ప్రాణా, ఇహ ప్రాణాః,
మమ జీవ ఇహ స్థితః మమ సర్వేంద్రియాణి
వాగ్మనః చక్షుః శ్రోత్ర జిహ్వా ఘ్రాణ వాక్ పాణి పాద పాయూపస్థ లింగాణి, ఇహై వాగత్య అస్మిన్ శ్రీ చక్రే సుఖం చిరం తిష్ఠంతు స్వాహా.
ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణ మిహనో దేహి భోగం
జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరంత మనుమతే మృళయానః స్వస్తి.
అమృతం వై ప్రాణాః, అమృతం ఆపః ప్రాణానేవ యథా స్థానముపహ్వయతే. ప్రాణ ప్రతిష్ఠాపన ముహూర్తో సుముహూర్తో అస్తు.
ఆవాహితో భవ, స్థాపితో భవ, సుప్రసన్నో భవ, వరదో భవ, అవకుంఠితో భవ, స్థిరాసనం కురు కురు, ప్రసీద ప్రసీద.
అని పూలను శ్రీ చక్రముపై వదల వలెను.

**8. వస్త్రము**

అమ్మవారికి వస్త్రము సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, కుడి చేతిలోకి పుష్పము లేదా అక్షతలు తీసుకుని
“ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః వస్త్రం సమర్పయామి / వస్త్రార్థం పుష్పం / అక్షతాన్ సమర్పయామి”
అని చెబుతూ, ఆ పుష్పమును అమ్మవారి యంత్రము/ విగ్రహము పైన ఉంచవలెను.

### 9. ఆభరణము

అమ్మవారికి ఆభరణములు సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, కుడిచేతిలోనికి పుష్పము లేదా అక్షతలు తీసుకుని,
“ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః ఆభరణార్థే పుష్పం / అక్షతాన్ సమర్పయామి”
అని చెబుతూ ఆ పుష్పము లేదా అక్షతలను అమ్మవారి యంత్రము/ విగ్రహము పైన ఉంచవలెను.

### 10. గంధము

అమ్మవారి మెడకు గంధము పూస్తున్నట్లు భావన చేస్తూ, పుష్పముతో గంధము తీసుకుని,
“ఐం హ్రీం శ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః గంధం సమర్పయామి”
అని చెబుతూ, అమ్మవారి యంత్రము/ విగ్రహము పైన గంధము సమర్పించవలెను.

### 11. కుంకుమ

అమ్మవారికి కుంకుమ సమర్పించినట్లు భావన చేస్తూ,
“ఐం హ్రీం శ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః కుంకుమాన్ సమర్పయామి”
అని చెబుతూ, అమ్మవారి యంత్రము/ విగ్రహము పైన కుంకుమ సమర్పించవలెను.
(యథా శక్తి లలిత సహస్ర నామం, త్రిశతి, లేదా ఖడ్గమాలా చదివితే మంచిది)

### ధూపము

అగరువత్తి వెలిగించి, జ్వాల ఆపివేసి,
“ ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః ధూపమాఘ్రాపయామి”
అని చెబుతూ, అమ్మవారికి ధూపం చూపించవలెను.

### 12. దీపము

దీపమును చేతిలోనికి తీసుకుని, హృదయ స్థానము కంటే పైకి ఉండేటట్లుగా పట్టుకుని,
“ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః దీపం సమర్పయామి”
అని చెబుతూ, అమ్మవారికి దీపం చూపించవలెను.

### 13. నైవేద్యము

ఒక పళ్లెములో పళ్లు / పక్వాన్నములు (అప్పుడే వండిన పదార్థములు) నైవేద్యముగా ఉంచి, ఆ పళ్లెము చుట్టూ ప్రదక్షిణంగా (ఎడమ వైపు నుండి కుడివైపుకు) నీరు చల్లుతూ, క్రింద ఇవ్వబడిన మంత్రమును చెప్పవలెను.
ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్
ఓం ఆపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం
తరువాత, అమృతమస్తు అని చెబుతూ, నైవేద్యంపైన ఒక చుక్క నీటిని చల్లవలెను.
తరువాత నైవేద్యం చుట్టూ నీటిని చల్లుతూ క్రింది మంత్రమును చెప్పవలెను
అమృతో పస్తరణమసి, సత్యంత వర్తేన పరిషించామి (పగటి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)

అమృతో పస్తరణమసి, ఋతంతాత్వర్తేన పరిషించామి (రాత్రి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః నైవేద్యం సమర్పయామి"

అని చెప్పి, తరువాత క్రింది మంత్రములను చదువుతూ, ఆరు సార్లు అమ్మవారికి నైవేద్యమును సమర్పించవలెను.

ఓం ప్రాణాయ స్వాహా
ఓం అపానాయ స్వాహా
ఓం వ్యానాయ స్వాహా
ఓం ఉదానాయ స్వాహా
ఓం సమానాయ స్వాహా
ఓం బ్రహ్మణే స్వాహా

ఇలా నైవేద్యం సమర్పించిన తరువాత, అమ్మవారికి నీరు త్రాగటానికి ఇస్తున్నట్లు భావన చేస్తూ, ఒక ఉద్ధరిణతో నీటిని తీసుకుని, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి అని చెబుతూ, ఉద్ధరిణ లోని నీటిని అమ్మవారికి చూపించి , ఆ జలమును మీరు స్వీకరించవలెను.

* తరువాత, పళ్లెం చుట్టూ అప్రదక్షిణంగా (కుడి వైపు నుండి ఎడమ వైపుకు) నీటిని చల్లుతూ, అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి అని చెప్పవలెను.

* అమ్మవారి చేతులు కడుగుతున్నట్లు భావిస్తూ, హస్తౌ ప్రక్షాళయామి అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.

* అమ్మవారి కాళ్లు కడుగుతున్నట్లు భావిస్తూ, పాదౌ ప్రక్షాళయామి అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.

* అమ్మవారికి త్రాగటానికి నీరు ఇస్తున్నట్లుగా భావిస్తూ, ఆచమనీయం సమర్పయామి అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.

## 14. మంత్ర పుష్పము

పుష్పములు లేదా అక్షతలు చేతిలోనికి తీసుకుని,

"కాత్యాయనాయ విద్మహే కన్యాకుమారి ధీమహి తన్నో దుర్గి ప్రచోదయాత్"

"కులకుమారి విద్మహే మంత్రకోటి సుధీమహీ తన్న కౌలీ: ప్రచోదయాత్"

"త్రిపుర సుందరి విద్మహే పీఠకామిని ధీమహి తన్న క్లిన్నే ప్రచోదయాత్"

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః మంత్రపుష్పం సమర్పయామి"

అని చెప్పి తరువాత ఆ పుష్పములు లేదా అక్షతలను స్వామివారి చిత్రముపైన ఉంచవలెను.

## 15. నీరాజనము

హారతి కర్పూరం వెలిగించి అమ్మవారికి చూపిస్తూ క్రింది మంత్రములను చెప్పవలెను.

"ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః నీరాజనం సమర్పయామి"

* ఇక్కడ హారతి పాట పాడవచ్చును.

* తరువాత పళ్లెములో ఒక చుక్క నీటిని విడువ వలెను.

* హారతి యొక్క ఉష్ణాన్ని (వేడిని) రెండు చేతులతోటి కళ్లకు అద్దుకుంటూ, "రక్షాం ధారయామి" అని చెప్పవలెను.

* చివరిగా, కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని, ఆ అక్షతల పైనుండి సన్నని ధార వలె నీటిని పోయాలి. నీరు మరియు అక్షతలు – మధ్య వేలు మరియు ఉంగరం వేళ్ల మధ్య మార్గం ద్వారా ఒక పళ్లెం లోకి ప్రవహించాలి. ఇలా చేస్తూ క్రింది మంత్రం చెప్పాలి.

"మంత్ర హీనం, క్రియా హీనం, భక్తి హీనం, శ్రద్ధా హీనం, ద్రవ్య హీనం పరమేశ్వరా,
యత్ పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే. మయా కృత
షోడశోపచార పూజా ఫలం సర్వం శ్రీ మాత అర్పణమస్తు."

ఓం పూర్ణమథః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే, పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా అవశిష్యతే
ఓం శాంతిః శాంతిః శాంతిః



# ఆణిముత్యాలు

మనం ప్రపంచంలో గందరగోళం సృష్టించడానికి పంపించబడలేదు,
కొత్త అర్థాన్ని తీసుకురావడానికి పంపించబడ్డాము.

- శ్రీ గురు కరుణామయ

SOUNDARYALAHARI


**SRIVIDYA LEARNING CENTRE**
#27&28 Chairman Rajamanikyam Street, Karthinagar,
Near new railway station, KANCHIPURAM 2, Tamil Nadu - 631502, India.
Ph. +91 8088 25 66 32 | srimeru999@gmail.com | www.srimeru.org